


కొమురయ్య త్యాగం మరువలేనిది

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 04 ఏప్రిల్ , 2026 | పేజీలు : 05

# కమ్యూనిస్టులు అంటేనే మోదీ,అమిత్ షాకు భయం

కమ్యూనిస్టు ఉద్యమం లేకపోతే ప్రజల తరఫున గళమెత్తే శక్తులు కనుమరుగు

ప్రజా సమస్యల పరిష్కారానికే ఇంటింటికి సిపిఐ : సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి

ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అన్నింటినీ అమలు చేయాలి : సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/చండూరు** : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు కమ్యూనిస్టులంటే ఎందుకు భయం అని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి ప్రశ్నించారు.పార్లమెంట్‌లో కమ్యూనిస్టులపై చేసిన ఆరోపణలు అనవసరమని పేర్కొన్నారు.దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం లేకపోతే ప్రజల తరఫున గళమెత్తే శక్తులు కనుమరుగవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్నందుకే కమ్యూనిస్టులను విమర్శిస్తున్నారని తెలిపారు.శుక్రవారం చండూరులోని సిపిఐ కార్యాలయం మాధగోని నరసింహ భవనంలో నిర్వహించిన మునుగోడు నియోజకవర్గ స్థాయి జిల్లా కౌన్సిల్ సమావేశానికి పల్లా వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల,ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తూ, ఆదాని అంబానీ వంటి పెద్ద కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చుతోందని తీవ్రంగా ఆరోపించారు. ఈవిధానాల వల్ల దేశానికి పెను ప్రమాదం పొంచి ఉందని ఆయన హెచ్చరించారు. మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తూ దేశ ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలు దేశానికి హానికరమని అన్నారు. సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సిపిఐ నిరంతరం కృషి చేస్తోందని,అలాంటి పార్టీకి ప్రజల మద్దతు అవసరమని అన్నారు.సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఏప్రిల్ 1నుండి 10వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికి సిపిఐ కార్యక్రమం నిర్వహిస్తూ, సామూహిక నిధుల సేకరణ చేపడుతున్నామని తెలిపారు.ప్రజలు విరాళాలు అందించి ఈఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి కీలకమైన ఎస్ఎల్బీసీ,డిండి ఎత్తిపోతల పథకాలను త్వరగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.అంజాచారి,గురిజా రామచంద్రం, నరసింహ,తీర్పారివెంకటేశ్వర్లు, రామలింగయ్య,గిరిరామ, మండల కార్యదర్శులు నల్పరాజు సతీష్ కుమార్,చాపల శ్రీను,సుదన రమేష్, బుర్ర శేఖర్,రమేష్,తిప్పర్తి రాములు,చలపతి,లాలు, బిక్షంరెడ్డి పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారానికే 'ఇంటింటికీ సిపిఐ'

నేటి నుండి 10వ తేదీ వరకు కార్యక్రమం

సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట** : గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడడమే లక్ష్యంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 'ఇంటింటికీ సిపిఐ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు గోదా శ్రీరాములు తెలిపారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండలం మర్రిగూడెం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని వారు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత గడ్డపై వంద ఏళ్లు పూర్తి చేసుకున్న సిపిఐ, దేశాన్ని మతోన్మాద, కార్పొరేట్ శక్తుల నుండి విముక్తి చేసేందుకు రాజీలేని పోరాటం చేస్తోందని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా రైతుల హక్కులను కాలరాసేలా 3 రైతు చట్టాలను, కార్మిక హక్కులను హరించేలా 4 కార్మిక చట్టాలను తీసుకురావడం దుర్మార్గమన్నారు.ఇంటింటికీ తిరుగుతూ ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుంటామని, వాటి పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని స్పష్టం చేశారు.సమసమాజ స్థాపన కోసం పోరాడుతున్న సిపిఐకి కార్మికులు, రైతులు, వ్యాపారులు, ఉద్యోగస్తులు తమ వంతుగా నిధి సేకరణలో సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధర్మారెడ్డి గూడెం సర్పంచ్ కొల్లూరి రాజయ్య, బండి జంగమ్మ, పేరబోయిన మహేందర్, మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్ పాల్గొన్నారు. వీరితో పాటు మున్సిపల్ మాజీ కోఆప్షన్ మెంబర్ పేరబోయిన పెంటయ్య, మర్రిగూడెం సర్పంచ్ బోదాసు స్వప్న జగన్, నాతకాని కిష్టమ్మ, లక్ష్మి, గడ్డం యాదమ్మ, నాటకాని యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




## భక్తి శ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు





## వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/రామన్నపేట : రామన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ సాధనకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేయడం జరిగిందని రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్ గౌడ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. వాల్ పోస్టర్ ఆవిష్కరించిన వారిలో పోచబోయిన మల్లేశం, పోతరాజు శంకరయ్య, వర్కాల గోపాల్, నకరికంటి అశోక్, సాల్వేరు అశోక్, ఎస్ కె చాంద్, గద్దం యాదగిరి, ఎండి ఫజల్, కూనూరు కృష్ణ, జెట్టి శివప్రసాద్, గొలుసుల ప్రసాద్, గంగాపురం యాదయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం



ప్రజాపక్షం/రామన్నపేట : రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని శుక్రవారం గుడ్ ఫ్రైడే సెలవు అయినప్పటికీ కూడా విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ముందుగా బడిబాట కార్యక్రమం యొక్క కరపత్రంను గ్రామ సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్, కరపత్ర దాతలు బత్తుల శ్రీనివాస్, ఏఏపీసి చైర్ పర్సన్ పులగం సులోచన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డిలు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇట్టే సోమిరెడ్డి, ఉయ్యాల బిక్షమయ్య, దూదిగామ సువర్ణ, మందుగుల వెంకటయ్య, కొసన మాధవి, నకిరేకంటి అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణికి పురుడుపోసిన డాక్టర్ వినయ్‌కుమార్

ప్రజాపక్షం/మునగాల: మండల పరిధిలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీకి పురుడుబోసిన డాక్టర్ వినయ్‌కుమార్ శుక్రవారం మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన వెంపటి వీరబాబు కుమార్తె లక్ష్మి భవానికి సడన్‌గా పురిటినొప్పులు రాగా ఎఎన్ఎం నర్సమ్మను సంప్రదించారు. వెంటనే వారు స్పందించి డాక్టర్ వినయ్‌కుమార్‌కు వివరించగా హస్పటల్ సిబ్బందికి చెప్పి డెలవరి ఏర్పాట్లు చేశారు. దీంతో తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయ్‌కుమార్ మాట్లాడుతూ మండల గర్భిణీలు పిహెచ్‌సిలో డెలివరి చేయించుకోవాలని సూచించారు. పల్లె దావఖాన డాక్టర్ వైష్ణవి, నర్సింగ్ ఆఫీసర్ సునిత, ఎఎన్‌ఎంలు నాగమణి, పద్మ, నర్సమ్మ, ఆశ భాగ్యలక్ష్మి, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.





## సాయిగాయత్రి విద్యాలయ 6వ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/మునగాల: లక్ష్యంతో కూడిన విద్య విజయానికి తొలిమెట్టుగా నిలుస్తుందని కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్, శ్రీసాయి గాయత్రి విద్యాలయ చైర్మన్ అర్వపల్లి శంకర్ అన్నారు. గురువారం రాత్రి మండల కేంద్రంలో సాయి గాయత్రి విద్యాలయంలో నిర్వహించిన 6వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు ఒత్తిడిలేని విద్య అందించేందుకు తరగతి గదిలో ఉపాధ్యాయులు, ఇంటి వద్ద తల్లిదండ్రులు కృషి చేయాలని తద్వారా విద్యార్థుల మానసిక స్థితిగతుల్లో మంచి పురోగతి ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యాలయ చైర్మన్ అర్వపల్లి ఉషారాణి, నాయకులు కాసర్ల కోటయ్య, కందిబండ సత్యనారాయణ, విశ్రాంత మండల విద్యాధికారి ఓరుగంటి రవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ప్రజాపక్షం/మునగాల: మండల పరిధిలోని బరాఖత్‌గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003 04 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గత 23 ఏళ్ల క్రితం పాఠశాలలో తాము చదువుకున్న కాలం నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందోత్సవాలతో గడిపారు. ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు గోళ్లమూడి అప్పారావు, మంత్రిప్రగడ విజయలక్ష్మి, చందూరి ప్రసాదరావు, గంగయ్య, ఎండి హమీద్, కొల్లు వెంకటేశ్వర్లు, ఆరె వీరారెడ్డి, రాధారాణి, పద్మావతి, కవిత, నాగిరెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తమ బ్యాచ్‌లో ఇబ్బందుల్లో స్నేహితులకు అండగా ఉంటామని నిర్ణయం తీసుకున్నారు. పూర్వ విద్యార్థులు సైదులు, దారా పుల్లారావు, గోదాటి రాజేష్, ఉపేందర్, లింగరాజు, మోడె శ్రీనివాస్, బాలసైదా, సునీత, అప్సర, ఈశ్వరమ్మ, సలీమా, సైదులు, కృష్ణ, మధు, నాగమణి, నాగేంద్ర పాల్గొన్నారు.



## బుక్కెడు బువ్వ కోసం ఎదురుచూస్తున్న ఓ తల్లి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : కడుపునిండా అన్నం పెట్టి కంటికి రెప్పలా చూసుకుంటారని అనుకుంటే కన్న కొడుకులే కాటికి చేరేలా చేస్తున్నారని బుక్కెడు బువ్వకోసం ఎదురుచూస్తున్న శతాధిక వృద్ధురాలి ఆకలి కేకలు మోతె మండలం నామవరం గ్రామంలో మారుమోగుతున్నాయి. వివరాల్లోకి వెళితే సూర్యాపేట జిల్లా మోతె మండలం నామవరం గ్రామానికి చెందిన నల్లగంతుల వెంకమ్మ (95) భర్త మూడు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించాడు. వెంకమ్మకు ముగ్గురు కుమారులు పాపయ్య, వెంకన్న, ఎల్లయ్యలు ఉన్నారు. ఇంత వరకు బాగానే ఉంది ఇగ ఇక్కడే మొదలైంది అసలు కథ. తండ్రి మరణించాక తల్లిని మంచిగా చూసుకుంటామని నమ్మపలికిన ఆ ముగ్గురు కొడుకులు తల్లిపేరుమీద ఉన్న ఎ.309గుంటల స్థలాన్ని తలా ఒక ఎకరం మూడు గుంటల చొప్పున తల్లితో సంతకాలు పెట్టించుకుని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇంకేముంది వాళ్ళ పని అయిపోయిందని తల్లితో మాకేం పని ఉందని కన్నతల్లిని ఒంటరిని చేసి ఊర్లో వదిలేసి వెళ్లారు. కొడుకులు చేసిన పనికి అవాక్కైన ఆ తల్లి నా కొడుకులకు బుద్ధిచెప్పి నాకు బుక్కెడు అన్నం పెట్టించడం మహాప్రభో అంటూ సూర్యాపేట ఆర్‌డిఓ అధికారిని స్థానికుల సహాయంతో సంప్రదించింది. స్పందించిన ఆర్‌డిఓ వెంటనే ఆ ముగ్గురు కుమారు



లను పిలిపించి ఒక్కక్కరూ నెలకు రూ.1500 చొప్పున ఆ తల్లికి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. అయినా ఆర్‌డిఓ ఆదేశాలు సైతం బేఖాతరు చేస్తూ తల్లిని అక్కడే వదిలేసి వెళ్లారు. దిక్కుతోచని స్థితిలో బిడ్డను ఆశ్రయించింది ఆ తల్లి. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడి నడుములు విరిగిన ఆ కన్నతల్లిని పోషించలేక కూతురు సైతం ఇబ్బంది పడుతుంది. ఆస్తి పొంది అందలం ఎక్కిన ముగ్గురు కొడుకులకు బుద్ది చెప్పి తనకు బుక్కెడు అన్నం పెట్టించాలని నిస్సహాయస్థితిలో ఉన్న ఆ తల్లి వెంకమ్మ, స్థానికులు జిల్లా కలెక్టర్, అధికారులను వేడుకుంటున్నారు.



## 18న వెదిరి రామచంద్రారెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ

ప్రజాపక్షం/భూధాన్ పోచంపల్లి : భూదాన ఉద్యమం మొదలై 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవాలలో భాగంగా ఈనెల 18న ప్రథమ భూదాత వెదిరె రామచంద్ర రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో రామచంద్ర రెడ్డి కాశి విగ్రహా ఆవిష్కరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలను ముఖ్య అతిథులుగా ఆహ్వానించేందుకు శుక్రవారం అధ్యక్షులు పోతగల్ల దానయ్య అధ్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీ చైర్మన్ తడక వెంకటేశ్వర్లను రావాలని లెటర్ ద్వారా కోరారు. కాంస్య విగ్రహము ఓపెనింగ్ చేసిన తదనంతరం ఆచార్య వినోబాజీ ఆశ్రమం వరకు భారీ ర్యాలీ తీయనున్నట్లు చెప్పారు. తదుపరి బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులు రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులు అలాగే అఖిలభారత సర్వ సేవ సంగు మేనేజింగ్ ట్రస్ట్, ఆల్ ఇండియా సర్వోదయ మండలి జాతీయ అధ్యక్షులు, ఇతర నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ కులాల సంఘాల నాయకులు, వివిధ యువజన సంఘాల నాయకులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సేవా సమితి గౌరవ అధ్యక్షులు స్థానిక కౌన్సిలర్, పెద్దల చక్రపాణి గౌరవ సలహాదారులు, గునిగంటి మల్లేష్, ఉపాధ్యక్షులు కొమ్ము లక్ష్మణ్, ఇబ్రహీంపట్నం అంజయ్య, ప్రధాన కార్యదర్శి కరగల కుమార్, సహాయ కార్యదర్శి వంగూరి రాజు, చేరాల నరసింహా పాల్గొన్నారు.

## 'న్యూస్'లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: పట్టణంలోని న్యూస్ కిడ్స్ ప్లేమేట్‌లో గురువారం యుకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల చైర్మన్,36 వ డివిజన్ కార్పొరేటర్ గంట్ల అనంతరెడ్డి గారు హాజరై,చిన్నారుల ప్రతిభను అభినందించారు. కిడ్స్ ప్లేమేట్ ప్రిన్సిపల్ అలుగుబెల్లి స్పందన మాట్లాడుతూ విద్యార్థులు ఆనందంతో నేర్చుకుంటూ ముందుకు సాగాలని,తల్లిదండ్రుల సహకారం పిల్లల అభివృద్ధికి కీలకమని తెలిపారు.విద్యార్థులు గ్రాడ్యుయేషన్ దుస్తులు ధరించి,సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి,కిడ్స్ ప్లేమేట్ ప్రిన్సిపల్ అలుగుబెల్లి స్పందన, హెడ్ మిస్ట్రెస్ గంట్ల పద్మ,ప్రిన్సిపల్ అలుగుబెల్లి తిరుమల్ రెడ్డి,కవిత,మాధవి,ఫాతిమా,పర్వత్ రెడ్డి,జగన్ రెడ్డి,రవితేజ, హిమబిందు,సాయి శ్రీ,వనజ,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రూ.5లక్షల ప్రమాద బీమా చెక్కు

ప్రజాపక్షం/నాంపల్లి: మండలంలోని పస్నూర్ గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు రాపోతు సందీప్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో,ఆయన కుటుంబాన్ని పరామర్శిస్తూ ఆర్థిక సహాయం అందించారు.శుక్రవారం పిఠాపురంలోని జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరితో కలిసి రాష్ట్ర యువజన నాయకులు,మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గోకుల రవీందర్ రెడ్డి, సందీప్ కుటుంబ సభ్యులకు రూ.5లక్షల ప్రమాద భీమా చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు సాంత్వన తెలియజేసి,పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చింతకాయల సత్యనారాయణ పాల్గొన్నారు.





## మణెమ్మను పరామర్శ

ప్రజాపక్షం/దేవరకొండ; దేవరకొండ మండలం తాటి కోల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డు లక్ష్మయ్య భార్య బొడ్డు మణెమ్మ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందిన మణెమ్మను శుక్రవారం తాటికోల్ గ్రామంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సీనియర్ నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్, నాయకులు కృష్ణ, తులసిరాం, బాలు, సయ్యద్, గోపి తదితరులు ఉన్నారు.

## టీకాలు వేయించాలి

ప్రజాపక్షం/గుండాల; రైతులు తమ పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని మండల పశువైద్యాధికారి డా. యాకుబ్ రైతులకు సూచించారు. శుక్రవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పెద్దపడిశాల గ్రామంలో ఏర్పాటు చేసిన టీకాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సుమారు 350 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రణమల్ల అనిత శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ మల్లేష్, వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గోపాల మిత్రలు గోవింద్, కృష్ణ, నరేష్, శ్రీను, సోమశేఖర్,రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన ఎస్‌కే. చాంద్ పాషా ఇటీవల కారు ఢీకొనడంతో మరణించాడు. మృతునికి భార్య, ఒక చిన్న పాప ఉన్నారు. కుటుంబ యజమాని అకాల మరణంతో ఆ కుటుంబం ఇబ్బందులు పడకూడదని చాంద్ పాషాతో కలిసి కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008/09 సంవత్సరంలో చదువుకున్న స్నేహితులు అందరూ కలిసి స్నేహితుని కుటుంబానికి రూ. 35వేలను అందజేశారు. ఆ కుటుంబానికి మునుముందు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. నగదు అందజేసిన వారిలో స్నేహితులు బోడ మహేష్, పంగ మల్లేష్, జక్కుల శంకర్, కొండమీది రామాంజనేయులు, షేక్ అక్బర్ ఉన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ

ప్రజాపక్షం/అర్వపల్లి ః ఈనెల 8, 9 తేదీల్లో మండల కేంద్రంలోని మల్లు స్వరాజ్యం స్మారక భవనంలో శుక్రవారం సిపిఎం పార్టీ శిక్షణ తరగతులు విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలు, పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొలిశెట్టి యాదగిరి రావు, వజ్జె శ్రీనివాస్, శివ వెంకన్న, కొమ్ము విజయకుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డిగూడలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం



ప్రజాపక్షం/నల్లగొండ(నార్కట్ పల్లి): మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో మండలంలోని ఎల్లారెడ్డి గూడ గ్రామంలో తలపెట్టిన వేసవి శిబిరం శుక్రవారం నాల్గవ రోజున విద్యార్థులు శ్రమదానం చేశారు.ఈసందర్భంగా విద్యార్థులతో పాటు గ్రామ సర్పంచ్ ఎల్లందుల లింగస్వామి రోడ్లను శుభ్రం చేశారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు స్వీయ క్రమశిక్షణ,సేవా తత్పరత, సామాజిక స్పృహ అలవర్చుకోవడంతో పాటు గ్రామంలో యువతకు స్ఫూర్తిదాయకంగా ఎన్ఎస్ఎస్ శిబిరం నిలుస్తుంది అన్నారు. విద్యార్థులు రోజువారి చేపడుతున్న అవగాహన కార్యక్రమాలలో పాల్గొనడం గ్రామస్తులతో మమేకమయ్యే మంచి సందర్భంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ షరీఫ్,వార్డ్ సభ్యులు మేడి వాసుదేవ్,మేడి రవి,రేగట్ట సతీష్,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డిపై అసత్య ప్రచారాలు సరికాదు



ప్రజాపక్షం/మునుగోడు: సోషల్ మీడియాలో అభివృద్ధి ప్రదాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై కొంత మంది అసత్య ఆరోపణలు చేస్తున్నారని, అలాంటి వారిని తాటతీస్తామని డీసీసీబీ మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.శుక్రవారం మునుగోడు మండలానికి మంజూరైన 165 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి అందిస్తున్న గొప్ప నాయకుడు రాజగోపాల్ రెడ్డి అని పేర్కొన్నారు. గతంలో 15 సంవత్సరాలు అధికారంలో ఉన్న వారు బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టుకు నిధులు ఇవ్వలేదని విమర్శించారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తి చేసిన ఘనత కోమటిరెడ్డి బ్రదర్స్‌దేనని కొనియాడారు. ఈ ప్రాజెక్టు ద్వారా మునుగోడు మండలానికి సాగునీరు అందించేందుకు రాజగోపాల్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయనపై అబద్ధపు ఆరోపణలు చేస్తే సహించబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు,వివిధ గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహదారిపై కనిపించని ప్రమాద హెచ్చరిక బోర్డులు...

**తరుచు ప్రమాదాల భారీన పడుతున్న వాహనదారులు...పట్టించుకోని అధికార యంత్రాంగం**



ప్రజాపక్షం/నేరేడుగొమ్ము; నేరేడుగొమ్ము మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులపై మూలమలుపులు, వంపులు అధికంగా ఉండడంతో మూలమలుపులు, వంపుల వద్ద ఎటువంటి ప్రమాద హెచ్చరికల బోర్డులు కూడా లేకపోవడంతో తరుచుగా ప్రమాదాలు జరుగుతున్న పరిస్థితి నెలకొంది. పర్యాటక ప్రాంతంగా పేరు గాంచిన వైజాగ్ కాలనీకి వెళ్ళాలన్నా ఈ ప్రాంతం నుండే వెళ్ళాలి. వైజాగ్ కాలనీకి వెళ్లే ప్రయాణికులు రోజురోజుకు పెరుగుతుండడంతో రోడ్డుపై ఎటువంటి ప్రమాద హెచ్చరికలు, సూచికలు లేకపోవడంతో వాహనాలు ప్రమాదాలకు గురై ప్రయాణికులు, పర్యాటకులకు ఇబ్బందిగా మారింది పరిస్థితి, రోడ్డు మొత్తం మూలమలుపులు, వంపులు, చెట్లతో నిండి పోవడంతో ప్రయాణాలు చేయాలంటేనే వాహనదారులు భయపడాల్సిన వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్యాటక ప్రాంతంగా పేరుగాంచిన వైజాక్ కాలనీ రోజురోజుకు అభివృద్ధి చెందుతున్నా రోడ్డుకు ఇరువైపు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లుగా వ్యవహరించడం సోచనీయం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండలంలోని గుర్రపుతండా, కొత్తపల్లి, పెద్దమునిగల్, ఇతర గ్రామాల వద్ద ప్రమాద హెచ్చరికల బోర్డులను ఏర్పాటు చేసి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి



ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) : ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన మండలి ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్, ఉపాధ్యక్షులు మోలుగూరి రాజు, మల్ల క్రాంతి, రంగ శ్రీను, బుషిగంపల శివనారాయణ, యువజన మండలి సభ్యులు రాగటి సత్యనారాయణ, మొలుగూరి కరుణాకర్, తవిటి వెంకన్న, సూరారం రాము, పంజాల కాశీనాథ్, దిగోజు రమేష్ చారి, కోరే అశోక్, యాస గోవర్ధన్ రెడ్డి, బండ శివాజీ, కోరే రాజు, కోరే మహేష్, లోడి మధు, లోడి మణికంఠ, కోరే ప్రశాంత్, మజ్జిగ శివ, పంజాల శివ సాయి, సూరారం భాను, దొంతి శివ, పంజాల శివ తదితరులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ డ్రైవర్లు అవగాహన

ప్రజాపక్షం/నేరేడుచర్ల: రోడ్డు భద్రతపై ట్రాక్టర్ డ్రైవర్లు అవగాహన కలిగి ఉండాలని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్ ట్రాలీలకు నెంబర్ ప్లేటు తప్పనిసరిగా ఉండాలని, రేడియం స్టిక్కర్లు లేకుండా రాత్రిపూట ప్రయాణించకూడదన్నారు. ట్రాక్టర్లకు మైకు లు పెట్టడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. హుజూర్‌నగర్, గరిడేపల్లి, పొనుగోడు నుంచి వచ్చే ట్రాక్టర్లు శివాలయం బైపాస్ రోడ్డు నుండి గంగమ్మ తల్లి ఎదురుగా హోసన్న మందిరం బైపాస్‌లో మిర్యాలగూడెంకు వెళ్లాలని సూచించారు. అనంతరం ట్రాక్టర్ ట్రాలీలకు రేడియం స్టిక్కర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దు చేసే ఆలోచన

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఫీజు రియంబర్స్‌మెంట్‌పై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు బదులు, బలహీనవర్గాల విద్యార్థులకు గొడ్డలిపెట్టు లాంటిదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ హైకోర్టు తీర్పు చాలా బాధాకరమని తీర్పును పునః సమీక్షించాలని ఆయన హైకోర్టును కోరారు. లక్షల రూపాయలు ఖర్చు పెట్టి పేద, మధ్య తరగతి విద్యార్థులు ప్రస్తుతం చదువుకునే పరిస్థితి ఉందా అని అన్నారు. పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఫీజు రియంబర్స్‌మెంట్ ఎత్తివేసే కుట్రలో భాగంగానే ఈ తీర్పు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపాయలు దోచి పెడుతుంది గాని విద్యార్థులు చదువుకోవడానికి డబ్బులు ఇవ్వడానికి మాత్రం మనసు ఒప్పడం లేదన్నారు. విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆ మాత్రం ఖర్చు పెట్టకపోవడం బాధాకరమన్నారు.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన



ప్రజాపక్షం/అర్వపల్లి ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మండల పరిధిలోని అడివెముల గ్రామంలో శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక కళాకారుల బృందం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కలకోట్ల శైలేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు. సాంస్కృతిక జిల్లా సారధి వేముల శ్రవణ్ కళాకారుల బృందం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై ఆటపాటలతో వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వజ్జె రవి, కళాకారాలు వెన్నెల నాగరాజు, వేముల శ్రవణ్, ఈర్ల సైదులు, మేడిపల్లి వేణు, చల్లా లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆత్మగౌరవానికి ప్రతీక...

ప్రజాపక్షం/దేవరకొండ; ప్రజా పాలనలో సొంతింటి కల సాకారం అయ్యిందని పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ ఇండ్లు నిలుస్తున్నాయని సర్పంచ్‌ల ఫోరం దేవరకొండ మండల అధ్యక్షులు కొర్ర రాంసింగ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మైనంపల్లి కొర్రతండాలో ఎంఎల్ఏ బాలునాయక్ సూచన మేరకు కొర్రతండాకు చెందిన కొర్ర రేఖా రమేష్ నాయకులకు ఎంఎల్ఏ బాలునాయక్ ఆధ్వర్యంలో మంజూరైన ఇందిరమ్మ ఇంటిని సర్పంచ్ కొర్ర రాంసింగ్‌నాయక్ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలునాయక్, మాజీ సర్పంచ్ పాండు పాల్గొన్నారు.



## ఆఫీసర్స్ క్లబ్ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/నకిరేకల్:** ఆఫీసర్స్ క్లబ్ ప్రతిష్టను దెబ్బతీయడానికి కొందరు వ్యక్తులు చేస్తున్న కుటిల ప్రయత్నాలను నమ్మవద్దని క్లబ్ అధ్యక్షులు పి. పార్ధసారధి,ప్రధాన కార్యదర్శి నాయిని మధుసూదన్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో సభ్యులను అప్రమత్తం చేశారు.క్లబ్‌తో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం అసాంఘికంగా వ్యవహరిస్తూ, ప్రస్తుత పాలకవర్గంతో సంబంధం లేకుండా సభ్యత్వాలు ఇప్పిస్తామంటూ డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు.

## సూరయ్య జీవితం అందరికీ ఆదర్శం

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండలంలో నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించచిన సొంపంగు సూరయ్య జీవితం ఎందరికో ఆదర్శమని సూరయ్య అదే కార్యాలయంలో చిన్న స్థాయి అటెండర్‌గా ఉద్యోగం నుండి తహసిల్దార్‌గా ఎదగటం గొప్ప విశేషమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. అటెండర్ స్థాయి నుండి అంచెలంచెలుగా డిపార్ట్‌మెంట్ ఎగ్జామ్స్ పాసై డిప్యూటి తహసిల్దార్ నుంచి తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలోని వేల్పుపల్లి గ్రామానికి చెందిన బరిగే భాస్కర్ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి గుజ్జవాని కుంట తండా సర్పంచ్ గుగులోతు ధూప్ సింగ్ నాయక్ అంత్యక్రియల నిమిత్తం రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టికుండ నీరు ఆరోగ్యానికి వరం



**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని చిట్టంపాడు గ్రామం పంచాయతీ పరిధిలో నూతన పాలకవర్గం బస్టాండు వద్ద మట్టి కుండల తోటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామ సర్పంచ్,కోరే దేవేంద్ర సైదులు, ఉప సర్పంచ్ అమరవాది యాదయ్య మాట్లాడుతూ వేసవికాలంలో మట్టికుండ నీరు తాగడం ఆరోగ్యానికి ఎంతో మంచిది అని అన్నారు. వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య 99వ జయంతిలో మండల నాయకులు

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ప్రభుత్వం నిర్వహించిన దొడ్డి కొమరయ్య 99వ జయంతి ఉత్సవాలలో మండల కేంద్రం చెందిన నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు సర్పంచ్ చిన్నం బీరప్ప, ఆత్మకూర్ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, మజ్జిగ రాంబాబు, కేమిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేత్రదానం ద్వారా ఇద్దరికి వెలుగు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలోని వీటి కాలనీకి చెందిన 73 ఏళ్ల కుంభం పూలమ్మ శుక్రవారం కన్నుమూశారు.ఈవిషాద సమయంలోనూ ఆమె కుటుంబ సభ్యులు మహత్తరమైన నిర్ణయం తీసుకుని నేత్రదానం చేసి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు.ఈ సమాచారం అందుకున్న వెంటనే ఐ డొనేషన్ సెంటర్ మేనేజర్ డాక్టర్ పుల్లారావు నేత్రదానం సేకరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణం ఒక జీవితానికి ముగింపు అయినప్పటికీ,నేత్రదానం ద్వారా అది మరికొందరికి కొత్త జీవితం అందిస్తుంది.పూలమ్మ గారి కుటుంబం తీసుకున్న నిర్ణయం అందరికీ ఆదర్శం అని తెలిపారు.తల్లిని కోల్పోయిన దుఃఖాన్ని పక్కన పెట్టి "మన బాధ ఇంకొకరికి వెలుగుగా మారాలి అనే ఉన్నత భావనతో ముందుకు వచ్చిన కుటుంబ సభ్యుల నిర్ణయం సమాజానికి గొప్ప సందేశమని ట్రస్ట్ చైర్మన్ లయన్ కెవి ప్రసాద్ పేర్కొన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ కడిమి,రావుల శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి,జ్యోతి రెడ్డిలు పాల్గొన్నారు.

# ప్రాచీన శివాలయంపై నిర్లక్ష్యం



**హనుమాన్ జయంతి రోజునే తలుపులు మూసివేతపై భక్తుల ఆగ్రహం**

**ప్రజాపక్షం/మునుగోడు:** మండల కేంద్రంలోని ప్రాచీన శివరామ క్షేత్ర ఆలయ నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం బయటపడింది. పుణ్యదినమైన హనుమాన్ జయంతి రోజునే ఆలయం ఉదయం వేళల్లో తెరవకపోవడం భక్తుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. ఉదయం 9:30 గంటల వరకు ఆలయం మూసి ఉండడంతో దర్శనానికి వచ్చిన భక్తులు నిరాశతో బయట నుంచే మొక్కులు చెల్లించుకొని వెనుదిరగాల్సి వచ్చింది.ఆలయ తలుపులు ఎందుకు తెరవలేదని స్థానిక నాయకులు ప్రశ్నించగా, సరైన సమాధానం లేకుండా ఆలస్యంగా స్పందించిన పూజారులు సుమారు 10:30 గంటల సమయంలో మాత్రమే ఆలయాన్ని తెరవడం గమనార్హం.పూజా కార్యక్రమాల పట్ల ఇంత నిర్లక్ష్యం ఎందుకని భక్తులు ప్రశ్నిస్తున్నారు.దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నప్రాచీన ఆలయంలో ఇటువంటి పరిస్థితులు నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది.ఇటీవల ఆలయ చైర్మన్ రాజీనామా చేసిన తర్వాత నిర్వహణ పూర్తిగా దెబ్బతిందని స్థానికులు విమర్శిస్తున్నారు.బాధ్యత వహించాల్సిన అధికారులు,పూజారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.తక్షణమే కొత్త కమిటీని నియమించి ఆలయ నిర్వహణను సక్రమంగా చేపట్టాలని,భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.



## చిన్నారుల నూతన వస్త్ర షాప్ ప్రారంభం

**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి పట్టణంలో చిన్నారుల నూతన వస్త్ర ప్రపంచం 'కిడ్స్ వరల్డ్' షాప్‌ను భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి పట్టణ వినియోగదారులకు ముఖ్యంగా పిల్లల కోసం అత్యాధునిక డిజైన్లు నాణ్యమైన వస్త్రాలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. చిన్నారుల కోసం అన్ని రకాల వెస్ట్రన్, ఎత్నిక్, బ్రాండెడ్ కలెక్షన్స్ ఒకే చోట లభించడం పట్టణ ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని నిర్వాహకులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్పుల విజయ్, అమరేందర్, షాప్ నిర్వాహకులు సాయి, నిఖిల్, సుందర్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలు కోసం నిలదీయండి

**ప్రజాపక్షం/భువనగిరి :** పేదలకు, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీల అమలు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీయాలని అఖిల భారతీయులు వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాప్ జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీల అమలు కోసం ఎమ్మెల్యేలను, మంత్రులను, కాంగ్రెస్ నాయకులను గ్రామ గ్రామాన ప్రజలు, వ్యవసాయ కూలీలు నిలదీయాలని కోరారు ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.జహంగీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లల పెంటయ్య, గంగాదేవి సైదులు పాల్గొన్నారు.




# ఏసు క్రీస్తు త్యాగం, క్షమకు ప్రతీక గుడ్ ఫ్రైడే



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** క్రీస్తు సిలువైన తన మరణం ద్వారా, సమస్త మానవాళి కోసం చేసిన నిస్వార్ధ త్యాగానికి ప్రేమకు ప్రతీకగా గుడ్ ఫ్రైడ్ నిలుస్తుందని విచారణ గురువు ఫాదర్ సాగర్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ చర్చిలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ ప్రార్ధనలో సిస్టర్స్ సుదంరమ్మ, పుష్ప, దివ్య, జ్ఞాన సుందరి, అధిక సంఖ్యలో క్యాథలిక్ విశ్వాసులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మునగాల:** మండలంలోని పెనియేలు సంఘాలలో గుడ్‌ఫ్రైడే వేడుకలు పేనియేలు సంస్థ వ్యవస్థాపకులు అర్చి బిషఫ్ డాక్టర్ జె.సుదర్శనం అదేశాల మేరకు శుక్రవారం తెల్లవారుజామున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల పెద్దలు కె.రాజు, కరుణ, మాధవి, సువార్తమ్మ, అబ్రహం, విజయమ్మ, మరియమ్మ, విక్టోరియమ్మ, జె. కర్య, తబిత పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చివ్వెంల :** సూర్యాపేట 4వ వార్డు ఖాసీంపేట బేతెస్థ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. తీతు, బాబు, ఉపేందర్, బాబు, యేసుపాదం, వెంకన్న, జానయ్య పాల్గొన్నారు.







**ప్రజాపక్షం/మోతె/పెన్‌పహాడ్ :** మండల కేంద్రంతోపాటు మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో గుడ్‌ఫ్రైడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్‌లు యిర్మీయా, లాజర్, దావీదు, కోర్నలి, తిమోతి, ఎలీషా, మోస, భక్తులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** క్రీస్తు త్యాగరీతిని స్మరిస్తూ నిరుపేదలకు నిస్వార్ధమైన సేవ చేయడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని విశ్వాస పరిచర్య ప్రార్ధన మందిరం వ్యవస్థాపకులు, సామాజికవేత్త, పాస్టర్ ధీరావత్ హన్యానాయక్ అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా చేపట్టిన 72గంటల ఉపవాస దీక్ష సిలువ యాగం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో రమాబాయి, సుధారాణి, జనార్ధన్, కోటమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.






**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మానవాళి పాప విముక్తి కోసం, లోక కల్యాణం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన కరుణామయుడు ఏసుక్రీస్తు బలిదానాన్ని స్మరించుకునే పవిత్ర దినం గుడ్ ఫ్రైడే అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో క్రైస్తవ సోదరులతో కలిసి చర్చిలో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.



మేళ్లచెరువు



నందికొండ

# గడప దాటితే గుబులు..

# అడుగేస్తే దడ!





### పల్లె,పట్టణం తేడా లేకుండా జంతువుల జైలులో జనం

### వీధుల్లో కుక్కల స్వైర విహారం ఇళ్లపై కోతుల బీభత్సం

### చింపాంజీ వేషాలు తాత్కాలికమే మళ్లీ పాత కథే!

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఒకప్పుడు పల్లె అంటే ప్రశాంతతకు ప్రతీక పట్టణం అంటే అభివృద్ధికి చిరునామా కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఎక్కడ చూసినా భయం ఏ వీధిలో విన్నా ఆందోళన పల్లెలు,పట్టణాలు అన్న తేడా లేకుండా జంతువుల బెడద ప్రజలను వణికిస్తోంది. కుక్కల గుంపులు వీధుల్లో సంచరిస్తుంటే,కోతులు ఇళ్లపైకి ఎక్కి బీభత్సం సృష్టిస్తున్నాయి.ఇటు మొరిగే కుక్కలు అటు విరుచుకుపడే కోతులు* ఈ రెండింటి మధ్య సామాన్యుడి జీవితం భయాందోళనల మధ్య నడుస్తోంది. ఎప్పుడు,ఎటు నుంచి ఏ జంతువు దాడి చేస్తుందో తెలియక ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నారు.

**పసివాడిపై పిచ్చి పంజా**

నకిరేకల్ పట్టణంలోని 12వ వార్డు శివాజీనగర్‌లో చోటుచేసుకున్న ఘటన ప్రజల్లో భయాన్ని మరింత పెంచింది. ఇంటి ముందు ఆడుకుంటున్న ఐదేళ్ల బాలుడు శరత్ చంద్రకాంత్‌పై పిచ్చికుక్క అకస్మాత్తుగా దాడి చేసి ముఖంపై తీవ్ర గాయాలు చేసింది. బాలుడి కేకలు విన్న తల్లిదండ్రులు ఆందోళనకు గురై, వెంటనే మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు.ఇలాంటి ఘటనలు ఒక్కటే కాదు దాదాపు ప్రతి రోజూ ఏదో ఒక గ్రామంలో, పట్టణంలో జరుగుతూనే ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు.అయినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**చింపాంజీ వేషాలు తాత్కాలిక ఉపశమనం మాత్రమే!**

కోతుల బెడద తట్టుకోలేక కొన్ని గ్రామాల్లో ప్రజలు వినూత్న మార్గాలు అవలంబిస్తున్నారు.చింపాంజీ ముసుగులు ధరించి కోతులను భయపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇవి కేవలం తాత్కాలిక ఉపశమనంగా మాత్రమే మిగిలిపోతున్నాయి.మొదటి కొన్ని రోజులు భయపడి పారిపోయిన కోతులు, తరువాత ఈ ఎత్తుగడలను గుర్తించి మళ్లీ గుంపులుగా ఊళ్లపైకి దాడి చేస్తున్నాయి. ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలు ఎత్తుకెళ్లడమే కాకుండా, అడ్డువచ్చిన మహిళలు, వృద్ధులపై దాడి చేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయి.చెర్వుఅన్నారం గ్రామంలో ఇటీవల ఓ మహిళపై దాదాపు 40 కోతులు ఏకకాలంలో దాడి చేసిన ఘటన స్థానికులను తీవ్ర భయాందోళనకు గురి చేసింది.

**తక్షణ చర్యలు అవసరం**

కుక్కలు,కోతుల బెడద రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి శాశ్వ త పరిష్కారం చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహించడం కోతులను పట్టి అటవీ ప్రాంతాలకు తరలించడం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షణ పెంచడం వంటి చర్యలు తక్షణమే చేపట్టాలని కోరుతున్నారు. చింపాంజీ వేషాలు వేసినా రెండు రోజులు మాత్రమే ఉపశమనం మళ్లీ కోతులు వస్తున్నాయి. మా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నాం. అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలి” అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కొమురయ్య త్యాగం మరువలేనిది





**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహనికి పూలమాలలు వేసి కొమురయ్య 99వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడుగా చరిత్రలో నిలిచారని తెలిపారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, సీపీఐ జిల్లా నాయకుడు సిలివేరు అంజయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, శంకర్‌పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి వీరమరణం పొందిన యోధుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో బిసి వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి నరసింహులు, డిటిడిఓ శంకర్, వివిధ సంఘాల నాయకులు సత్యనారాయణ, డాక్టర్ రామ్మూర్తి, చిన్న శ్రీరాములు, సత్యనారాయణ, హుస్సేన్, రాజయ్య, లింగయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ పట్టణ కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులుబాసిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 99వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు సాయిని యాదగిరి మచ్చగిరి, లక్ష్మి నరసింహస్వామి మాజీ డైరెక్టర్ ఎమ్మె మల్లేశం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కంకల కృష్ణయ్య పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ సమాజానికి చైతన్య విప్లవ స్ఫూర్తి దొడ్డి కొమురయ్య అని యాదవ ఉద్యోగుల సంఘం డివిజన్ నాయకులు అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా పట్టణంలోని బీసీ భవనంలో సంఘం నాయకలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చిమట మల్లయ్యయాదవ్, చేగొండి మురళీయాదవ్, మదుసూదన్‌యాదవ్, మారం శ్రీనివాస్, దాసరాజు జయరాజు, గుండెబోయిన నాగేశ్వర్‌రావుయాదవ్, డాక్టర్ రాజు, మాలోత దశరథనాయక్, రాపోలు పరమేష్, రవికుమార్, పున్నా రాములు ఉన్నారు.

**ప్రజాపక్షం/అర్వపల్లి :** దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలను మండల కేంద్రంలో జాజిరెడ్డిగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆయన జయంతిని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ బింగి కృష్ణమూర్తి పలువురు యాదవ సంఘం నాయకులు, యాదవులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కత్తుల లక్ష్మమ్మ, పులిచెర్ల శ్రీరాములు, రమేష్, ఎల్లంల కొమురెల్లి, పోలబోయిన కిరణ్ కుమార్, గట్టిగొర్ల లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మునుగోడు:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పెత్తందారుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కురుమ సంఘం నాయకులు పేర్కొన్నారు.శుక్రవారం ఆయన 99వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, మాలిగా యాదయ్య, బండారు శ్రీను,బండారు మహేష్,మెట్టు శంకర్,అందుగుల నరేష్,మందుల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బీబీనగర్ :** తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి, మాజీఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్‌లు అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగ పోరాటంలో అమరుడైన ఈ కార్యక్రమంలో బొక్క జైపాల్ రెడ్డి, రాచమల్ల శ్రీనివాసులు, చింతల సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ గోలి నర్సింహరెడ్డి, మంచాల రవికుమార్ విగ్రహ కమిటీ సభ్యులు జాన సత్యనారాయణ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల ఆశయాలు ఆకాంక్షలను నెరవేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం అధ్యక్షులు కోరె బిక్షపతి, గ్రామం మాజీ సర్పంచ్ బిఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, మండల బిఆర్‌ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ పాల్గొన్నారు.



